## భారతదేశంలో

# బౌద్ధ నిర్మూలన



ఆంగ్లమూలం :

దొప్పలపూడి సత్యనారాయణ

అనువాదం :

డా॥ గుమ్మా వీరన్న

హేమా పబ్లికేషన్స్, చీరాల - 523 155

**భారతదేశంలో బౌద్ధ నిర్మూలన**

Bharatadeshamlo Boudha Nirmulana - by Dr. Gumma Veeranna
Telugu Translation of Doppalapudi Satyanarayana's
'Annihilation of Buddhism in India

తొలిముద్రణ : జనవరి, 2021

కాపీలు : 1000

కాపీరైట్స్ : రచయితవి

వెల : రూ. 120
$ 10

**కాపీలకు :**

1. డా॥ గుమ్మా వీరన్న
5-4-1413, శారదానగర్,
వనస్థలిపురం పోస్ట్, హైదరాబాద్ -500 070.
సెల్ : 9866681927

2) మేడూరి సత్యనారాయణ
రాడికల్ హ్యూమనిస్టు సెంటర్
ఇంకొల్లు - 523 167,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 98499 35117

3) నవోదయ బుక్ హౌస్
ఆర్యసమాజ్ ఎదురువీధి
కాచిగూడ, హైదరాబాద్

ముద్రణ : రోష్ని గ్రాఫిక్స్,
ఐ.డి.ఎ, ఉప్పల్, హైదరాబాద్
సెల్:9246172133

ప్రచురణ : హేమా పబ్లికేషన్స్,
చీరాల - 523 155,
ఇంకొల్లు - 523167

# భారతదేశంలో బౌద్ధ నిర్మూలన

## -: విషయసూచిక :-


బౌద్ధ ఉజ్జీవన సాహసం ................................ 3

అనువాదకుని మాట ................................ 8

పరిచయం ................................ 13

1 ఏది నిజమైన బౌద్ధం? ................................ 26

2 బుద్ధుడు పీడిత ప్రజల పోరాట యోధుడు ................................ 53

3 బౌద్ధాన్ని బ్రాహ్మణీకరించడం –
నూతన బ్రాహ్మణమత ఆవిర్భావం ................................ 71

4 మహాయానం – ముసుగు వేసుకున్న వేదాంతం ................................ 96

5 ఆర్యసంఘం అంటే ఏమిటి? ................................ 105

6 మహాయానాన్ని బ్రాహ్మణరాజులు ఎందుకు పోషించారు? ...... 118

7 బౌద్ధనిర్మాణాల విధ్వంసం – బ్రాహ్మణ దేవాలయాల నిర్మాణం.. 128

8 బౌద్ధ పతనానికి వ్యభిచారమే కారణమా? ................................ 155

పాదసూచికలు (**FOOT NOTES**) ................................ 196

**ఆధారగ్రంథాల జాబితా (BIBLIOGRAPHY) ............215**

# పరిచయం

బుద్ధుడిని ప్రపంచంలోనే గొప్ప మానవవాదిగా అందరూ అంగీకరించారు. తాత్వికరంగంలో ఆయన అందించిన సేవలు అనన్యం. భారతదేశంలో స్వేచ్ఛా సమానత్వ సౌభ్రాతృత్వాలను నెలకొల్పిన గొప్ప యోధుడు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి బౌద్ధం కీర్తిప్రతిష్టలను సంపాదించి పెట్టింది. నేటికీ ఆధునిక చైనా భారతదేశాన్ని శాక్యముని భూమిగా పేర్కొంటుంది. ఆవిర్భవించిన భారతదేశంలోనే బౌద్ధం అంతరించి పోవడం మహా విషాదం. బౌద్ధం స్వదేశంలోనే అదృశ్యమై పోవడానికి చరిత్రకారులు ఇప్పటివరకు చాలా కారణాలను చూపారు. కులాల ఆధిపత్యం కొనసాగే విద్యావంతుల్లోనే ఆ కారణాలు మిగిలిపోయాయి. వాటిలో కులాల పక్షపాతమే ప్రధానంగా చోటు చేసుకుంది. బుద్ధుడు శాస్త్రీయ నాస్తికత్వాన్ని ప్రతిపాదించిన గొప్ప మేధావి అని, భారతదేశంలోని బ్రాహ్మణమతానికి ఆగర్భశత్రువని భారతదేశ చరిత్రను అధ్యయనం చేసే విద్యార్థులకు ఎంతమందికి తెలుసు? భారతదేశంలోని తార్కికతత్వానికి బుద్ధుడు మాత్రమే ఏకైక ప్రతినిధి అని తత్వశాస్త్ర విద్యార్థులకు ఎంతమందికి తెలుసు? బౌద్ధం యొక్క విప్లవాత్మకతత్వం, బౌద్ధానికి బ్రాహ్మణమతానికి మధ్య జరిగిన గొప్ప పోరాటం, బ్రాహ్మణ మతోద్ధారకులైన శంకరాచార్య, కుమారిలభట్టు తదితరులు బౌద్ధులను హింసించి, చంపిన విషయం వంటివి భారతదేశంలో కులాధిపత్యంతో కూడిన విద్యావంతుల కూటమిలో సరిగా వెల్లడి కాలేదు. విద్యారంగంలో బుద్ధుడికి సంబంధించిన సిద్ధాంతాలు మూల బౌద్ధతత్వాన్ని ప్రతిబింబించలేదు. అవి బౌద్ధాన్ని నిరాశావాదతత్వంగా ప్రచారం చేశాయి. బౌద్ధానికి, బ్రాహ్మణమతానికి మధ్య మౌలికమైన తేడా లేదని, భారతదేశంలోని హిందూమతం నుండే బౌద్ధం ఏర్పడిందని విద్యారంగం వెలువరించిన గ్రంథాలు తెలుపుతున్నట్లు కనిపిస్తోంది.

బ్రాహ్మణమతాన్ని పునరుద్ధరించేవారు 'హిందూమతం' అనే పదాన్ని బాగా వాడుకుంటున్నారు. భారతదేశ చరిత్రలో బ్రాహ్మణ సంప్రదాయాలవైపు జనాన్ని

ఆకర్షించడానికే వారు హిందూమతమనే పదాన్ని వాడుకుంటున్నారు. హిందూమత వైభవం అనే ముసుగులో నియంతృత్వ బ్రాహ్మణ మతాన్ని పునరుద్ధరించడానికే హిందూమతమనే పదాన్ని వారు ఎత్తుగడగా ఉపయోగించుకుంటున్నారు.

హిందూయిజం అనే పదం చాలా విశాల అర్థాన్నిచ్చేదని కొందరు చరిత్రకారులు పేర్కొంటున్నారు. అది భారతదేశంలోని విభిన్నమతాల, సంస్కృతుల సమాహారమని వారు పేర్కొంటున్నారు. భిన్న సంస్కృతుల సమ్మేళనం హిందూమతం గర్వించదగ్గ లక్షణమని వారు ప్రచారం చేస్తున్నారు. హిందూమతం లేదా హిందూ అనే పదంలోనే బౌద్ధులు, జైనులు కూడా కలిసిపోయి వున్నారని కులవాదులు ప్రచారం చేస్తున్నారు. బౌద్ధులుగాని, జైనులుగాని ఏనాడైనా హిందువులతో కలసిపోయినట్లు వారు చరిత్రలో సాక్ష్యం చూపించగలరా? వాస్తవానికి బుద్ధుడు, అతని శిష్యులుగాని లేదా మహావీరుడు, జైనులుగాని ఏనాడైనా చరిత్రలో తాము హిందువులమనిగాని, తమ మతం హిందూమతమనిగాని పేర్కొన్నారా? బ్రాహ్మణమతాన్ని బౌద్ధం, సాంఖ్యం వంటి బ్రాహ్మణ వ్యతిరేక మతాలను హిందూత్వం పేరుతో సమన్వయం చేయడం అనేది గొప్ప ఎత్తుగడ. హిందూమతం పేరుతో బ్రాహ్మణ భావజాలాన్ని సమర్థించుకోవడానికి, ప్రచారం చేసుకోవడానికి సంప్రదాయశక్తులు పన్నిన ఎత్తుగడ అది. హిందూయిజం అనే పదమే ఇటీవలి కాలం నాటిది. భారతదేశంలో బ్రాహ్మణమతానికి, బ్రాహ్మణ వ్యతిరేకమతాలకు మధ్య జరిగిన గొప్ప చారిత్రక పోరాటాన్ని ఉద్దేశపూర్వకంగా విస్మరించడానికే అది ప్రయత్నిస్తోంది. అది బ్రాహ్మణమతం యొక్క నియంతృత్వాన్ని, భారతదేశంలో ఆస్తిక, నాస్తిక వాదుల మధ్య జరిగిన తాత్విక సంఘర్షణను మరుగుపరుస్తుంది.

విష్ణువు యొక్క అవతారంగా భావించి, బుద్ధుడి విగ్రహాన్ని పూజించడం హిందూమత సహనానికి, లౌకిక వాదానికి సాక్ష్యమని సంప్రదాయవాదులు గొప్పగా చెప్పుకుంటున్నారు. భారతదేశంలో హిందూమతమంటే నూతన బ్రాహ్మణ మతమే. బ్రాహ్మణ పురోహితవర్గంగాని, వేదమత ప్రతినిధులుగా భావించబడే శంకరాచార్యలాంటి వారు గాని తమ మతం లేదా తత్వం హిందూమతమని ఏనాడూ పేర్కొనలేదు. భారతదేశ చరిత్రలో ఏ మతశాఖను అవలంబించే వారూ తాము హిందువులమనిగాని, తమ మతం

# 2. బుద్ధుడు పీడిత ప్రజల పోరాట యోధుడు

అసలైన బౌద్ధం యొక్క వర్గ స్వభావం ఏమిటనేది ముఖ్యమైన ప్రశ్న. భారతదేశంలో మహాయాన బౌద్ధం నిర్వహించిన పాత్రను విశ్లేషించడానికి ఈ ప్రశ్నకు సమాధానం కావాల్సి ఉంటుంది. అసలైన బౌద్ధం యొక్క వర్గ స్వభావాన్ని గురించి ఏకాభిప్రాయం లేదు. కొందరు బుద్ధుడిని పీడిత ప్రజల పోరాటయోధుడిగా భావించారు. మరికొందరు బుద్ధుడికి పీడిత ప్రజలతో ఉన్న సంబంధాన్ని సంశయించారు. ప్రాచీన భారతంలోని బానిసలు, బానిస యజమానులు అనే రెండు వర్గాలమధ్య రాజీ కుదిర్చే మతంగా బౌద్ధాన్ని పరిగణించారు.

బుద్ధుడి చరిత్ర తెరపైకి వచ్చేనాటికి భారత సమాజం బానిస దశలోనే కొనసాగుతోంది. దేశంలో అక్కడక్కడ ఆటవిక జాతులవారు కూడా ఉండేవారు. బానిసల జీవితాల్లోని దుర్భరమైన బాధల గురించి బుద్ధుడు మాట్లాడేవాడు.

క్రీస్తుకు పూర్వం ఆరవ శతాబ్దంలో మొదటిసారిగా బ్రాహ్మణాధిపత్యం క్రింద వర్ణాలవారీగా విభజించబడిన సమాజం ఉండేది. బ్రాహ్మణులే రాజులపైన పెత్తనం చేస్తూ రాజకీయాధికారాన్ని అనుభవించేవారు. పాలించే క్షత్రియులకు తల, మెదడు అన్నీ బ్రాహ్మణులే. మతం, సంస్కృతి, సామాజిక వ్యవహారాలకు చెందిన చట్టాలన్నిటిని వారే తయారు చేసేవారు. ఆర్థిక రంగానికి చెందిన ఉత్పత్తులన్నిటినీ అట్టడుగు వర్ణానికి చెందిన శూద్రులు, అస్పృశ్యులు తయారుచేస్తూ వారు మాత్రం బానిసలుగా కొనసాగేవారు. బానిసలు, యజమానులుగా ఉన్న సమాజాన్ని సమర్థించడానికి అది దేవుడిచ్చిన సామాజిక వ్యవస్థ అని చెప్పారు. ఉపనిషత్తులలోని భావవాదాన్ని మరింతగా పెంచి పోషించారు బ్రాహ్మణులు.

శూద్రుల సంపదను, బంగారాన్ని, భూములను, పశుసంపదను, వేల సంఖ్యలో మహిళా బానిసలను దోపిడీచేస్తూ బ్రాహ్మణులు విలాసవంతమైన జీవితాలను గడపడానికి కర్మ సిద్ధాంతం బాగా తోడ్పడింది. పురోహితవర్గం భూములను ఆక్రమించుకొని, సామాజిక బాధ్యత లేకుండా విలాసవంతమైన జీవితాలను గడిపారని చూపడానికి బౌద్ధంలో అనేక సాక్ష్యాధారాలు లభిస్తున్నాయి. ప్రాచీన భారతదేశంలో ఆర్థిక, రాజకీయ, మత వ్యవహారాలలో పురోహిత వర్గమే ఆధిపత్యం చెలాయించింది. పురోహితుల మార్గదర్శకత్వంలో, సంరక్షణలో కొనసాగే రాజులపాలనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప ప్రభుత్వపాలన అని నమ్మించడానికి వారు ప్రయత్నించారు. (1)అటువంటి విషమ పరిస్థితులలోనే భారతదేశంలో బుద్ధుడు అవతరించాడు.

మౌర్యులపాలనకు ముందుకాలంలో, భారతదేశ వాయువ్య ప్రాంతాలపై గ్రీకులు దండెత్తి వచ్చినపుడు కూడా దేశంలో పురోహితుల ఆధిపత్యమే కొనసాగుతుండేది. అందువల్ల ఆ విదేశీయులు భారతదేశంలోని బ్రాహ్మణులతోనే ప్రధానంగా పోరాడవలసి వచ్చేది. (2)

క్రీస్తుశకం ఏడవశతాబ్దంలో భారతదేశాన్ని బ్రాహ్మణుల దేశమని సామాన్యులు పిలిచేవారని హుయాన్‌సాంగ్ పేర్కొన్నారు. (3)

డి.పి. ఛటోపాధ్యాయ 'శైశవ బౌద్ధంలోని కొన్ని సమస్యలు' అనే వ్యాసం రాశాడు. అందులో ఆటవిక తెగలపట్ల బుద్ధుడి దృక్పథాన్ని బట్టి బుద్ధుడి వర్గ స్వభావాన్ని గురించి చర్చించాడు. అయితే ఈ పద్ధతి సరైనది కాదు. బుద్ధుడి బోధలన్నీ వర్ణ సమాజాన్ని ఖండించడానికి సంబంధించినవైనందువల్ల, బుద్ధుడు బానిసల జీవితాల్లోని బాధల గురించి మాట్లాడినందువల్ల, అతడు ఆటవిక తెగలపట్ల చూపిన దృక్పథం కంటె వర్ణ సమాజంపట్ల చూపిన దృక్పధాన్ని బట్టి మనం అతడి వర్గ స్వభావాన్ని నిర్ణయించడం సమంజసంగా ఉంటుంది.

ప్రారంభదశలోని బౌద్ధం స్వభావరీత్యానే బ్రాహ్మణిజానికి విరుద్ధమైంది. (4) బుద్ధుడు సమకాలీన వైదికమతం మీద దాడి చేశాడు. అది బ్రాహ్మణ కులస్తులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో కొనసాగిస్తున్న ఆధిపత్యాన్ని ప్రత్యక్షంగా సవాలు చేయడమే. ఆ కారణంగానే ఆనాటి బ్రాహ్మణులు బుద్ధుడికి, బౌద్ధ ఉద్యమానికి జీవితకాలమంతా బద్ధశత్రువులుగా మారిపోయారు. గొప్ప బ్రాహ్మణ

# 3. బౌద్ధాన్ని బ్రాహ్మణీకరించడం -

# నూతన బ్రాహ్మణమత ఆవిర్భావం

భారతదేశంలో నాస్తిక వాదానికి, వేదమతానికి మధ్యగల తాత్విక వైరుధ్యమే వర్ణ వ్యవస్థలోని సామాజిక వైరుధ్యానికి సైద్ధాంతిక ప్రతిబింబం. సాంఖ్య, చార్వాక, బౌద్ధ ఉద్యమాలే వేదమతానికి, ఉపనిషత్తులలోని భావవాదానికి ప్రధాన ప్రతిపక్షాలుగా నిలిచాయి. ఎప్పుడైతే నాస్తికవాదాన్ని హింసాత్మక పద్ధతుల ద్వారా నిర్మూలించడం పురోహిత వర్గానికి కష్టమైందో అప్పుడు ఆ వర్గం మోసపూరితంగా నాస్తికత్వాన్ని ఒక నిరాశావాదతత్వంగా మార్చి చూపడానికి ప్రయత్నించింది. అటువంటి మార్పునే భారతదేశంలో నాస్తికత్వాన్ని బ్రాహ్మణీకరించడంగా పేర్కొంటున్నాం.

బౌద్ధాన్ని బ్రాహ్మణీకరించడంలో ఎటువంటి ఎత్తుగడను ఉపయోగించారు? బ్రాహ్మణులు దొంగచాటుగా బౌద్ధ ఉద్యమంలో ప్రవేశించారు. వారు బౌద్ధ సంఘ ప్రతినిధులుగా వుంటూ నాస్తిక వాదంగా వున్న బౌద్ధాన్ని మోసపూరితంగా నిరాశావాద వేదాంతంగా మార్చివేశారు. మహాయాన బౌద్ధులందరూ బ్రాహ్మణులే. వారు ఉద్దేశపూర్వకంగానే సిసలైన బౌద్ధాన్ని నిరాశావాద వేదాంతంగా వక్రీకరించారు. బౌద్ధ సంఘం విజయవంతంగా పనిచేయడం కోసం బుద్ధుడు ప్రవేశపెట్టిన సంఘ నియమాలను మహాయాన బ్రాహ్మణులు ఎత్తుగడవేసి రద్దుచేశారు.

వినయపిటకలోని నియమాల గురించి బుద్ధుడు ప్రత్యేకించి చెప్పేవాడు. అందులోని నియమం ఏమిటంటే బౌద్ధ ఆరామాలలో, విహారాలలో నివసించే వారంతా వినయపిటకలో పొందుపరచిన సంఘ నియమాలను ప్రతినెల తప్పక పఠించవలసి ఉంటుంది.(1) బౌద్ధ సన్యాసులు ప్రతి 15 రోజులకొకసారి కలుసుకొని ధర్మాన్ని గురించి, వినయపిటక నియమాల గురించి

చర్చించుకోవాలని బుద్ధుడు నియమం పెట్టాడు.[2] బుద్ధుడు తన శిష్యులతో "సోదరులారా! సత్ప్రవర్తన కలిగి ఆచరణలో పెట్టండి. సంఘం విధించిన విధి నిషేధాలను పాటిస్తూ ఉండండి".[3] బుద్ధుడు మరణించిన తరువాత ఒకరోజు ఆనందుడు భిక్ష కోసం వీధిలో నడుస్తున్నాడు. అజాతశత్రువు మంత్రిగా వున్న వశకరుడు బుద్ధుని తరువాత ఉద్యమ వారసుడెవరని ఆనందుని అడిగాడు. బుద్ధుడు ప్రవేశపెట్టిన నియమాలే తమ భవిష్యత్తును నడిపిస్తాయని, అవే బౌద్ధ ఉద్యమ మార్గదర్శకాలుగా ఉంటాయని ఆనందుడు సమాధానమిచ్చాడు. బుద్ధుని ప్రకారం వినయ పిటకంలో పొందుపరచిన నియమాలను సక్రమంగా పాటించడంలోనే బౌద్ధ ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది.

బుద్ధుడిలా అన్నాడు. "సోదరులారా! మీరు తరచుగా కలిసి సమావేశాలు జరపండి. ఏకాభిప్రాయంతో ఉండండి. సంఘ నియమాలను పాటించడంలో ఏకాభిప్రాయంతో మెలగండి. గతంలో స్థిరపడిన నియమాలను వ్యతిరేకించకండి. ప్రస్తుత సంఘ నియమాల ప్రకారమే జీవించండి. సంఘంలోని పెద్దలను గౌరవించి, సహకరించండి. వారి మాటలకు విలువనివ్వండి. మనసులోని కోరికల ప్రభావానికి లోను కాకండి. ఒంటరి జీవితాన్ని ఆశించకండి. ఆత్మ విశ్వాసం పెంచేలా మనసును తీర్చిదిద్దండి. సాటి భిక్షువులు తమ వద్దకు వచ్చి ప్రశాంతంగా వుండేలా చూడండి. ఇలా చేస్తూ వున్నంత వరకు మీరు నశించరు. వృద్ధి చెందుతూనే ఉంటారు. ఇటువంటి పరిస్థితులు మీ మధ్య వున్నంతవరకు మీరు ఎన్నటికీ నశించరు. వృద్ధి చెందుతూనే వుంటారు".

బుద్ధుడి తరువాత సంఘానికి ఆదేశాలిచ్చే వారసుడుగాని, సర్వోన్నతాధికారి గాని ఎవరూ లేరు. సంఘానికి పెద్ద వుండడమనేది బుద్ధుడి బోధలకే విరుద్ధం. బౌద్ధ సంఘం ఒక ప్రజాస్వామ్య వ్యవస్థ. ఆనందుడు బుద్ధుడిని ఎల్లవేళలా కనిపెట్టుకొని ఉండేవాడు. బుద్ధుడు తన మరణానికి ముందు ఆనందుడితో ఇలా చెప్పాడు.

"ఆనందా! నీవిలా ఆలోచించు. బోధలన్నీ గురువు లేకుండా వచ్చినవే. మనకు గురువెవరూ లేరు. అయితే ధర్మం గురించి, నియమాల గురించి నీవలా అనుకోనక్కరలేదు. ధర్మం గురించి, వినయపిటకంలోని నియమాల

# 4. మహాయానం-ముసుగువేసుకున్న వేదాంతం

మహాయానమంటే బౌద్ధంలో వచ్చిన సహజమైన ఉన్నతమైన పరిణామమని సాధారణంగా భావిస్తారు. మనం బుద్ధుడి తాత్విక సిద్ధాంతాలను, మహాయాన సిద్ధాంతాలను జాగ్రత్తగా పరిశీలిస్తే అవి రెండూ పరస్పర విరుద్ధమైనవని తెలుస్తోంది. బుద్ధుడు పీడితప్రజల పోరాట యోధుడైతే, చరిత్రలో మహాయానం పాలకవర్గ ప్రయోజనాలకోసమే పాటుపడింది. పీడితప్రజల పక్షంగా వున్న తత్వం పీడించే ప్రజల తత్వంగా ఎందుకు మారింది? ఎలా మారింది? ఈ మార్పు విద్యావంతుల్లో సరిగా ప్రచారం కాలేదు. భిన్న కోణాలలో సమగ్రమైన దృక్పథంతో బౌద్ధాన్ని అర్థం చేసుకోవలసి వుంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మహాయానశాఖ ఆవిర్భావాన్ని పరిశీలించాలి.

ఆంధ్రలో శాతవాహనుల కాలంలోనే మహాయానశాఖ ఆవిర్భవించింది. బౌద్ధం తీవ్రంగా నిరసించిన బ్రాహ్మణ వ్యవస్థలన్నింటినీ బ్రాహ్మణులైన శాతవాహనులు పునరుద్ధరించారు. శాతవాహనులు ప్రారంభం నుండే బ్రాహ్మణ ధర్మాన్ని పాటించినట్లు మనం గమనించవచ్చు. శాతకర్ణి (క్రీ.పూ. 197-179) అనేక వైదిక యాగాలను నిర్వహించాడు.(1) బ్రాహ్మణాభివృద్ధికి తోడ్పడడం వల్ల, కుల సాంకర్యాన్ని ఆపడం వల్ల గౌతమీపుత్ర శాతకర్ణి 'వర్ణాశ్రమ ధర్మ పరిత్రాత', 'ఏకబ్రాహ్మణ' అనే బిరుదులను పొందాడు. శాతవాహనులు అనేక యజ్ఞయాగాదులను నిర్వహించారు. నాగార్జునుని అభిమానించే "యజ్ఞశ్రీ శాతకర్ణి' పేరును బట్టే అతనికున్న వైదికాచార సాంప్రదాయాలపట్లగల ఆసక్తిని తెలుసుకోవచ్చు. ఆ రాజులందరూ బ్రాహ్మణమతాభివృద్ధికి తోడ్పడ్డారు. బ్రాహ్మణులు అధిక సంఖ్యలో వుండి, ఉన్నతమైన గౌరవాన్ని పొందినట్లు ఆనాటి శాసనాలను బట్టి తెలుసుకోవచ్చు. నాటి పాలకులు బ్రాహ్మణులను బాగా గౌరవించి వారికి విలువైన బహుమాలిచ్చినట్లు తెలుస్తోంది. శాతవాహనులు

గ్రామాలను, భూములను బహుమతిగా ఇచ్చినందువల్ల బ్రాహ్మణులు సమాజంలో ఉన్నతవర్గంగా అధికారాలను అనుభవించారు.[2]

అదే సమయంలో పాలకవర్గం మహాసాంఘికులకు బాగా సహకరించింది. మహాసాంఘికులే తరువాత మహాయానులుగా రూపాంతం చెందారు. మహాయానాన్ని, బ్రాహ్మణ మతాన్ని శాతవాహనులు ఏక కాలంలో పోషించినందువల్ల కొంతమంది చరిత్రకారులు వారిది లౌకిక విధానమని ప్రచారం చేస్తున్నారు. మహాయానం రాజాదరణ పొందడానికి కారణం బౌద్ధం ముసుగులో అది బ్రాహ్మణతత్వాన్ని కలిగి వుండడమే. మహాయానతత్వం, మతం మొత్తం బౌద్ధం ముసుగులో వున్న బ్రాహ్మణ మతమే. పాలకవర్గ ప్రయోజనాలను కాపాడటానికే శాతవాహనులు మహాయానాన్ని బాగా వాడుకున్నారు, పాలకవర్గాల ప్రయోజనాలను కాపాడటానికే దాన్ని బాగా ఆదరించారు. శాతవాహన రాజులలో గొప్ప బ్రాహ్మణ మతోద్ధారకుడైన గౌతమీపుత్ర శాతకర్ణి మహాసాంఘికులకు భూములను దానంగా ఇచ్చాడు.

మహాయానశాఖ నాగార్జునుడు ఆకస్మికంగా సృష్టించింది కాదు. దాని వెనుక బ్రాహ్మణుల ఎత్తుగడలతో కూడిన సుదీర్ఘ ప్రక్రియ ఉంది. అటువంటి ఎత్తుగడలను అశోకుడు అణచివేశాడు. అందువల్ల శాతవాహనులకంటె ముందున్న కాలంలో అవి విజయవంతం కాలేకపోయాయి.

అశోకుడి జీవితకాలంలోనే బ్రాహ్మణులు వైతుల్యకుల పేరుతో పసుపురంగు వస్త్రాలు ధరించి బౌద్ధంలో చేరి దాన్ని లోపలినుండే నాశనం చేయాలనుకున్నారని మనం ఇదివరకే తెలుసుకున్నాం. వారు ప్రత్యేకంగా 'వైతుల్యపిటక' అనే దాన్ని సంస్కృతంలో రచించారు. బుద్ధుడు తుస్సిక స్వర్గంలో జన్మించాడని, ఏనాడూ భూమికి దిగిరాలేదని, అతడి మానసికాంశంగా వున్న ఆనందుడే ధర్మాన్ని బోధించాడని వారు భావించారు. వైతుల్య సూత్రాలే మహాయాన సూత్రాలని మనం గమనించాం. అందువల్ల వైతుల్యక బ్రాహ్మణులే మహాయానానికి పూర్వీకులైనారు.

ఎ.బి.కైత్ సరిగా ఇలా పేర్కొన్నాడు.

"మహాయాన వాదాన్ని మోసగాళ్లయిన వైతుల్యకులలోనే చూడవచ్చు.

# 6. మహాయానాన్ని బ్రాహ్మణ రాజులు ఎందుకు పోషించారు?

మహాయాన బౌద్ధమే థేరవాదబౌద్ధం (హీనయానం)పై ఆధిపత్యాన్ని కలిగి వుందని తప్పుడు ప్రచారం జరిగింది. దానివల్ల బౌద్ధం హిందూమతంలో శాంతియుతంగా విలీనమైపోయిందనే అహేతుక నిర్ణయానికి దారి ఏర్పడింది. భారతదేశంలో ఏడవ శతాబ్దంలో హుయాన్‌సాంగ్ చేపట్టిన బౌద్ధ సన్యాసుల గణనను బట్టి థేరవాద బౌద్ధులే మహాయాన బౌద్ధులపై ఆధిపత్యం కలిగివున్నట్లు రుజువవుతున్నది. భారతదేశంలో వున్న బౌద్ధ సన్యాసులలో నాల్గింట మూడువంతుల మంది బుద్ధుడి మూల సిద్ధాంతాలను అనుసరించేవారని, ఒక వంతు మంది మాత్రమే మహాయానులని అతడు పేర్కొన్నాడు. మహాయానులకు పాలకవర్గం నుండి గొప్ప ఆదరణ లభించినప్పటికీ మూల బౌద్ధులకు (థేరవాదులు) ప్రజలలో వున్న ఆదరాభిమానాలనుగాని, ప్రభావాన్నిగాని తొలగించలేకపోయారు.

మహాయానులకు లభించిన రాజాదరణను తరచుగా పొగడుతూ దాన్ని బౌద్ధం పట్ల బ్రాహ్మణ రాజులు చూపుతున్న సహనానికి నిదర్శనంగా చూపారు. బ్రాహ్మణ పాలకవర్గం యొక్క లౌకిక విధానానికి నిదర్శనంగా ప్రచారం చేశారు. బౌద్ధులపట్ల పాలకవర్గం అవలంబించిన హింసాత్మక విధానాల గురించి బ్రాహ్మణుల నుండి, విదేశీయుల నుండి లభించిన సమాచారాన్ని పై తెల్పిన తప్పుడు నిర్ణయాలవల్ల ఖండించడం జరిగింది.

వర్ణవ్యవస్థను ఉద్ధరించేవారు మహాయానాన్ని ఎందుకు ఆదరించారు? మహాయాన బౌద్ధం బ్రాహ్మణ సామాజిక వ్యవస్థ వ్యాప్తికి గొప్ప సేవలందించే ఉపనిషత్తుల భావవాదానికి వేసిన ముసుగు మాత్రమే. అందుకే పాలకవర్గం మహాయానులను ఆదరించడానికి వెనుకాడలేదు. మహాయానం భౌతిక

ప్రపంచం అవాస్తవమని బోధించింది. జీవితంలో ప్రాపంచిక సుఖాలను త్యజించాలని బోధించింది. అయితే తాము బోధించిన దానికి భిన్నంగా మహాయానులు బౌద్ధారామాలలో విలాసవంతమైన జీవితాలను గడిపారు. మహాయానులు రాజరికాన్ని దేవుడిచ్చిన వరంగాను, పవిత్రమైనదిగాను భావించారు. అయితే గౌతమ బుద్ధుడు రాజరికాన్ని గౌరవించలేదు. రాజ్యం పుట్టుకను భౌతికవాద సిద్ధాంతపరంగా వివరించాడు. మూలబౌద్ధులు (హీనయానులు) పాలకవర్గం నుండి శాశ్వత నిధులను ఆశించలేదు. దానికి విధేయులుగా వుండలేదు. భారతదేశ చరిత్రలో ఎల్లప్పుడూ థేరవాద బౌద్ధ సన్యాసులు తమ జీవనోపాధికి భిక్షాటన మీదనే ఆధారపడినట్లు తెలుస్తోంది. వారు బౌద్ధారామాల నిర్మాణంలో ప్రజల సహకారం మీదనే ఆధారపడినట్లు కూడా తెలుస్తోంది.

బుద్ధుడి అసలైన సిద్ధాంతాల విషయంలో మహాసాంఘికులు గందరగోళాన్ని సృష్టించారు. వారు వినయపిటక నియమాలను ఉల్లంఘించి, ఆస్తిక పోకడలతో కూడిన దుర్వ్యాఖ్యానాలతో ధర్మాన్ని భ్రష్టు పట్టించారు. అటువంటి సందర్భంలోనే బుద్ధుడి వాస్తవ సిద్ధాంతాలను తెలుసుకోడానికోసం అశోకచక్రవర్తి బౌద్ధ మహాసభను ఏర్పాటుచేశాడు. పాళీభాషలో రాయబడిన రికార్డులను పరిశీలించి అవి సరైనవని తేల్చాడు. అలాగే థేరవాద బౌద్ధాన్నే అసలు సిసలైన బౌద్ధంగా గుర్తించాడు. బౌద్ధ వేషధారులైన వైతుల్యక బ్రాహ్మణుల వంటివారు బౌద్ధ సంఘంలో చీలిక తేవడానికి ప్రయత్నించినపుడు అశోకుడు భారతదేశంలో వున్న అటువంటి వంచకులను గుర్తించి బహిష్కరించాడు.

బుద్ధుడిని చారిత్రక వ్యక్తిగా నిరాకరించి, పాళీ భాషలోని త్రిపిటకాల విలువను నిరాకరించిన మహాసాంఘికులు నిజమైన బౌద్ధులు కాదు. మహాయానానికి పూర్వీకులైన మహాసాంఘికుల దాడి నుండి నిజమైన బౌద్ధాన్ని (థేరవాదాన్ని) కాపాడటానికి అశోకుడు వారి ప్రయత్నాలను అణచివేశాడు. అశోకుడి మరణానంతరం వచ్చిన శాతవాహనులు అశోకుడు అణచివేసిన మహాసంఘికుల చర్యలన్నిటినీ పునరుద్ధరించారు. వారు బౌద్ధం తీవ్రంగా విమర్శించి ఖండించిన వర్ణవ్యవస్థను పునరుద్ధరించారు. అన్ని కులాలు కలిసిపోవడాన్ని ఆపేశారు. బ్రాహ్మణ వ్యవస్థలను బలపరిచారు.

ద్విజులు (ఆర్యులు) ప్రత్యేకించి బ్రాహ్మణులు మహాసాంఘికశాఖను సృష్టించి, దానిమీద ఆధిపత్యాన్ని చెలాయించారు. భారతదేశంలోని థేరవాదులకు

# 8. బౌద్ధ పతనానికి వ్యభిచారమే కారణమా?

అత్యంత విషాదకరమైన సంఘటన ఏమిటంటే పవిత్రమైన బౌద్ధ కేంద్రాలు లంజదిబ్బలుగా పరిగణించబడడమే. ఇది అత్యంత విచారకరం. బౌద్ధకేంద్రాలను లంజదిబ్బలుగా ఎందుకు పరిగణించారనే విషయంలో చరిత్రకారులు తగిన శ్రద్ధ వహించి పరిశీలించలేదు. వజ్రయానాన్ని అనుసరించే కొంతమంది బౌద్ధ భిక్షువులు, భిక్షిణులు వ్యభిచారానికి పాల్పడినందువల్లనే ఆ బౌద్ధకేంద్రాలకు ఆ పేరు వచ్చిందని, దానివల్లనే నైతికంగా దెబ్బతిన్న బౌద్ధం భారతదేశంలో పతనమైపోయిందని కొందరు చరిత్రకారులు పేర్కొంటున్నారు. అయితే ఇక్కడ కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

1) బౌద్ధకేంద్రాలకు లంజదిబ్బలనే పేరు రావడానికి అక్కడి తాంత్రికవాదం, వ్యభిచారమే కారణాలైతే అటువంటి పరిస్థితులే అధికారికంగా కొనసాగిన బ్రాహ్మణ కేంద్రాలకు ఆ పేరు ఎందుకు రాలేదు?

2) బ్రాహ్మణవర్గాల్లో వ్యభిచారం ఎందుకు పవిత్రంగా పరిగణించబడింది. బ్రాహ్మణవర్గాల్లో, దేవాలయాల్లో కొనసాగిన వ్యభిచారం, తాంత్రికవాద సంప్రదాయాలు, నైతిక పతనం భారతదేశంలోని బ్రాహ్మణవర్గాలను దేవాలయాలను ఎందుకు పతనం చేయలేకపోయాయి?

3) వజ్రయానాన్ని అనుసరించింది మహాయాన బ్రాహ్మణులా లేక సిసలైన హీనయాన బౌద్ధులా?

4) క్రీ.శ. ఏడవ శతాబ్దంలో వజ్రయానం భారతదేశంలో ఆవిర్భవించే నాటికి మహాయాన బౌద్ధానికి, సిసలైన బౌద్ధానికి వున్న స్థితిగతులు, స్థాయి, ప్రజలపై వాని ప్రభావం ఎలా వుండేది?

5) సిసలైన బౌద్ధులు ఏనాడైనా తాంత్రిక సంప్రదాయాలను అనుసరించారా? భారతదేశంలోని సిసలైన బౌద్ధులకు ఏం జరిగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bharata+Desamlo+Bouddha+Nirmulana**

* * *